శ్రీ

చన్నకేశవశతకము



గ్రంథకర్త

నారాయణం రామానుజాచార్యులు

సర్వస్వామ్యసంకలితము
ప్రతులు ౧౦౦౦

ప్రకటన

నాచే రచియింపఁబడిన యీ దిగువ నాటకములు త్వరలో ముద్రితములై యాంధ్రసోదరుల కరముల నలంకరింపఁగలవు.

౧. సుచంద్ర

ఇందలి యితివృత్త మతివిచిత్రమైనది. శృంగారరస రంజితము.

౨. వీరబభ్రువాహన

భారత కథ – వీరరసాలంకృతము.

ఈ నాటకమునకు శ్రీ ఉ. వే. శ్రీమాన్ బాలకవి, మధురకవి, ప్రౌఢకవి, సంగీతవిద్వాన్, పంచాంగం వేంకట రామానుజాచార్యులుగారు పీఠికయు, నాందీ ప్రస్తావనలున్ను ప్రేమపూర్వకముగా వ్రాసి యొసంగియుండిరి.

గ్రంథకర్త.

శ్రీరస్తు

శ్రీచన్నకేశవశతకము

గ్రంథకర్త:

శ్రీ. ఉ. ప్ర. శ్రీమాన్

నారాయణం రామానుజాచార్యులు

ఇయ్యది

శ్రీ. ఉ. ప్ర. శ్రీమాన్

దేవయజనం వేంకటరామాచార్యులుగారి

ద్రవ్యసహాయమున

ముద్రింపించి

ప్రకటింపఁబడియె.

ఉల్లిపాలెం.

1944

తొలి పలుకు

మాపురి నెలకొనియున్న దేవదేవుండగు శ్రీ చెన్నకేశవుని పదపద్మంబులందీ శతక సుమాంజలి సమర్పింపఁబడియె. ఇందలి మకరందము భక్తిరసమే దీనిం గ్రోలువారు శ్రియఃపతిని మానసక్త చిత్తులగు భక్తులు, కాన, వారికై మధుపానమున కాహ్వానించుట నిరర్థకమే, ఆ చంచరీకములను దోషపరిహారమున కర్థించుటయు ననవసరమే యని విరమించుచుంటిని.

తారణ }
చైత్రము }

ఇట్లు
గ్రంథకర్త,
నారాయణం రామానుజాచార్యులు.
ఉల్లిపాలెము.



"శ్రీమత్ప్రాణానుమహాదేశికాచార్యాయ నమః"

శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణే నమః

చన్నకేశవశతకము

శ్రీ చిత్తసుమభృంగ ♦ సింధురావద్భంగ
కరుణామయాపాంగ ♦ ఖగశతాంగ
నీలనీరదగాత్ర ♦ నిగమవేద్యచరిత్ర
సుమహితనుతిపాత్ర ♦ కమలనేత్ర
భుజగాధిపతితల్ప ♦ నిజదాసజనకల్ప
ధృతసత్యసంకల్ప ♦ హతవికల్ప
భవతూలవాతూల ♦ పరిపాలితకుచేల
మునిజనహృల్లోల ♦ కనకచేల

తే. గీ. కుందకుట్మలరదన పూ ♦ ర్ణేందువదన
సకలనిర్జరగణశస్త ♦ చక్రహస్త
సురుచిరవిలాస లకునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 1

సీ॥ బ్రహ్మాదులకు నిన్ను ♦ బ్రస్తుతింపఁగ నేర
రని వేదశాస్త్రంబు ♦ లనుచునుండ
నారదాది మహర్షు ♦ లరసి నీమహి
మంబు గన్గొనలేక ♦ మసలుచుండ
గగనజాండంబులే ♦ ఘనరూపుచే జిక్కి
కీలుబొమ్మలను బోలి ♦ కదలుచుండ
భుజగాధినేత ని ♦ న్భ్రమలుకొని చేయు
వక్త్రముల్ చాలక ♦ వగచుచుండ

తే॥ నల్పుఁడనె నెంత నాకెంతో ♦ యిందిరేశ
నిన్నుఁ దెలిసి నుతింప నా ♦ తన్నువాఁడ
సుమచిరవిలాస లసనాఖ్య ♦ పురనివాస
కృష్ణ కేశవదేవ వి ♦ శాలభాస. 2

సీ॥ దుష్టసంబుచే నన్ను ♦ నుద్ధరింతు ననుచు
జనువెంచుమార్గంబి ♦ చందముగను
కమలాక్ష భవదంఘ్రి ♦ తనువుగ నీసను లోకస్
శతకంబు నిర్మింప ♦ సాహసించి
పొందలిడితిని నేడు ♦ తుదిమాటస్పదము
మామక జిహ్వాగ్ర ♦ మందు నిలిచి
భక్తినవభావ సం ♦ హతియుక్త సౌభాగ్య
పదముల నందిచ్చి ♦ పడయు యశము

తే॥ నీ॥ నీవు కృపసేయు పదపదునే గెల్పువాడ
నిరతు నాకేమి తెలియు నో ణింగ నిజము

సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 3

సీ॥ స్తుతిగన్పురింపక నీ ♦ శతకమం జెనరేఁగి
గూర్చితంచును మదిం ♦ గుంజినాఁడు
కలికాలమున నింతరాం ♦ బులు దేవరసముకు
మునఁ జెప్పినందు కే ♦ మనమునందోకు
మూర్తిత్రయ కష్టసా ♦ ఖ్యముల నోకొంకకోటుఁ
దలఁచితినని యీర్ష్యఁ ♦ దగులఁబోకు
భవదంఘ్రిసారస ♦ భజన మేమరినాఁడ
నని మాచినంత నే ♦ గినియఁబోకు

తే॥ పాపినని భయపెట్టి ♦ పైకిరాకు
పద్మలోచన యిదె యల ♦ వాటు నీకు
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 4

సీ॥ నీలమేఘంబుపై ♦ నెగడు విద్యుద్వల్లి
యన రమభవమర ♦ మాఁదునొప్ప
బొడ్డుఁదమ్మివసించు ♦ బిడ్డతుంమడుకుచే
ముసదు తేఁటులు తమ ♦ మొనలువిప్ప
కుండలాంగదహార ♦ కోటీరమణిరుచు
ల్మెఱుఁగుమిట్లుగొల్పుచు ♦ మిన్నుఁగప్ప
కదలినచరణము ♦ గజలంబెల ఝణం
ఝణాత్కారగతులకుఁ ♦ జనుపఁ జెప్ప

తే॥ గీ॥ శేషతల్పము రవికాంతి ♦ మించదప్ప
ప్రేమొలసాత్వాతకరించు వ ♦ రాలకుప్ప
సుమచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 5

సీ॥ చూడామణిప్రభా ♦ సులలితపింఛావ
తంసంబు తళతళ ♦ త్రోవహింప
కస్తూరికాతిల ♦ కాభిరామంబైన
నగుమోము చందురు ♦ బిగువడంప
వరదాభయప్రశాంక ♦ వారిజాంచిత చతు
ష్కరములు దేవతా ♦ తతులనోంప
హారాంశుకంబు లు ♦ ద్యత్కోటి చండాంశు
మండలాహంకృతు ♦ ల్మాపివంప

తే॥ గీ॥ పదములంబుజగర్వ సం ♦ పదలఁద్రుంప
మ్రోలవేంచేయు నామోము ♦ లాలకింప
సుమచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ ♦ విశాలభావ. 6

సీ॥ బలిదానవునిద్రొక్కి ♦ పాతాళభూమికిఁ
బంపునప్పుడు నొప్పి ♦ పట్టెనేమొ
అభివాదవేళలం ♦ దజరుద్రవరాళి క
ర్కశరత్నములుదాకి ♦ కందెనేమొ
సామజేంద్రునిగావ ♦ సత్వరంబుగఁ దాము
వేంచేయ ... ♦ గాంచెనేమొ

గుహసైరిభాస్థి షం ♦ జరము నంబరవీధి
కెగఁదన్నుచో బాధ ♦ దగిలెనేమొ

తే. గీ॥ దేవదేవాధిదేవ నీ ♦ దివ్యచరణ
నీరజంబులనొత్తఁగ ♦ నిమ్ము రమ్ము
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ.

సీ॥ వైకుంఠమాధవ ♦ వాసుదేవ ముకుంద
నారాయణజనార్ధ ♦ నాబ్జనాభ
దామోదరానంత ♦ దైత్యాంతకతమాల
శ్యామలాకార సం ♦ సారదూర
వనధికన్యాపరి ♦ ష్వక్తవక్షోభాగ
భాగీరథీజాని ♦ భాగధేయ
నతశేషశేషాశ ♦ నాఞ్చితపదజల
జాత హృషీకేశ ♦ చక్రహస్త

తే. గీ॥ అనుచు జాగ్రదవస్థయం ♦ దహరహంబుఁ
దలఁతుఁ గలనైనఁ గన్పింప ♦ వలదె తండ్రి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ.

సీ॥ క్షీరపాథోధి గం ♦ భీర తరంగ ని
నాదంబుచేఁ జెవి ♦ నాటలేదొ
సురవారకామినీ ♦ వరనృత్తనిర్జితం
బుల లీనమై నినం ♦ గలుగలేదొ

చతురాననాది ని ♦ ర్జరబృంద జయజయ
ధ్వనులచే గట్టిఁజేసి ♦ విసఁగలేదొ
పర్యంకభూతాహి ♦ పతితీవ్రనిశ్వాస
పవనంబుచేఁ జివిఁ ♦ బడఁగలేదొ
తే॥ గీ॥ ఇంత మొఱవెట్టుచున్నఁగా ♦ సంతమైన
విన్నచోఁ బలుకుంకువే ♦ కన్నతండ్రి
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 9

సీ॥ రామశ్యామలమేఘ ♦ కోమలదీప్త్యభి
రామ సీతామన ♦ స్సీమకామ
కామకోటివిలాస ♦ కలికల్మషవిరాస
భువనమోహనరాస ♦ భుజగవాస
వాసవమదహార ♦ వైనతేయవిహార
నవనీతచోర దు ♦ ర్ణయవిదూర
దూరవీక్షణవేద్య ♦ వీరయూధాభేద్య
సవనఖండితచైద్య ♦ సాధుహృద్య
తే॥ గీ॥ హృద్యభవమగ్నవైద్య సం ♦ పద్యమాన
సద్యశఃపుంజ కలితావ ♦ వద్యవిద్య
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 10

సీ॥ వాల్మీకి దేవర ♦ వారి కీర్త్యంశము
ల్వ్యాపించి పరమని ♦ ర్దోషుఁడయ్యె

శుకయోగివర్యుఁడీ ♦ సుఁడవైన నీకథ
లివ్వుతించి షడ్వర్గ ♦ విజయుఁడయ్యె
వర్ణించి మీదివ్య ♦ వైభవం బక్రూరుఁ
డమరదుర్లభపదం ♦ బధిగమించె
శ్రీవిష్ణుచిత్తు మీ ♦ సేవ్యత్వమును జాటి
చెప్పి సంసృతివార్ధిఁ ♦ దప్పఁగొనియె

తే॥ గీ॥ నిపుడు నాపిచ్చివ్రాఁతలే ♦ మిచ్చునట్లు
పూనిచేయింపఁదలచితో ♦ బుద్ధియందు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ.

సీ॥ అసురబాలుని యార్తి ♦ నాలించి యాయస
స్తంభమందుననిల్వఁ ♦ దరలలేదె
సర్వలోకశరణ్య ♦ సన్నిధిఁ గృపసేయు
మనవిభీషణు దయం ♦ గనఁగలేదె
మొఱవినినంతనే ♦ బిఱబిఱ చనుదెంచి
కరినాథు నర్మిలి ♦ గావలేదె
అఖిలేశమాంపాహి ♦ యని ద్రుపదాత్మజ
చింతింపఁ గరుణ ♦ వీక్షింపలేదె
పతిపరిభూతయై ♦ పరమాత్మ గావవే
యన నహల్యను బ్రీతిఁ ♦ దనుపలేదె
ఓకృపానిధి నీవె ♦ నాకు దిక్కని ధ్రువుం
డర్థింప నతనికై ♦ యరుగలేదె

తే॥ గీ॥ అంత కరుణార్ద్రహృదయుండ ♦ వయ్య నెంత
వేఁడుచున్నను రక్షింప ♦ వేమి తండ్రి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 12

సీ॥ హరినామకీర్తన ♦ హర్యక్షరవముచే
సమయవే పాపౌఘ ♦ సామజములు
మురవైరి పదభక్తి ♦ పరశుధారాహతిఁ
బడకుండునే విప ♦ త్పాదపములు
వనజాక్షుదివ్య స ♦ పర్యానిలంబుచేఁ
బాయవే కామాది ♦ తోయదములు
చక్రహస్తుకథాప్ర ♦ సంగకీల దహింపఁ
జాలదే సంసార ♦ తూలరాశి

తే॥ గీ॥ ననుచు నీభక్తు లనిశంబు ♦ నభినుతింప
విననివాఁడైన లోకమం ♦ దనఘుఁడౌను
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 13

సీ॥ సకలదైత్యవితాన ♦ సామజహర్యక్ష
పాండవపక్ష శ్రీ ♦ వత్సవక్ష
కరుణాకటాక్ష ని ♦ ర్జరసంచయాధ్యక్ష
నవనీరజాతాక్ష ♦ భువనరక్ష
ధృతసత్యదీక్ష ♦ నిర్జితజాతరూపాక్ష
హితనిటలాక్ష భం ♦ జితమహోక్ష

ఘనశిరోరుహపక్ష ♦ వనధిశిక్షణదక్ష
శృంగారవీక్ష సం ♦ ద్భంగరూక్ష
తే॥ గీ॥ కృతమహార్ద్ర సతీశాప ♦ గతివిమోక్ష
దయఁగనంగదె భక్తమం ♦ దారవృక్ష
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 14

సీ॥ అజసూతిమానసాఁగ ♦ బుజకర్ణి కాంతరం
బునఁజిక్కి మార్గముం ♦ గనఁగలేదొ
ప్రహ్లాదు దృఢతరం ♦ బగుభక్తి సంకెల
ల్బంధింపఁ గదలఁగా ♦ వలను లేదొ
అంబరీషుధ్యాన ♦ శాంబరీ మహిమచేఁ
గలవరపడి దిక్కుఁ ♦ గానలేదొ
శ్రీ పరాశరమౌని ♦ శేఖరు వ్యాత్సాశ
బంధంబు విడఁదీయ ♦ బలములేదొ
తే॥ గీ॥ ఇట్టి ప్రత్యూహములు లాగి ♦ పట్టుకున్న
సేవసాయింప నశ్రద్ధఁ ♦ జేయఁగలవె
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 15

సీ॥ ధీరమహావీర ♦ కారుణ్యరసపూర
నిగమాంతసంచార ♦ నిర్వికార
బుధజనమందార ♦ పోషిత సురవార
కౌస్తుభమణిహార ♦ కలివిదార

మానితశతకోటి ♦ మన్మథాకార శ్రీ
రాధికాధరబింబ ♦ రాజకీర
వల్లవీజనచిత్త ♦ వైభవాలంకార
యమునావనవిహార ♦ యదుకిశోర

తే॥ గీ॥ జలధిగంభీర మేఘమే ♦ చకశరీర
నన్నుఁ జేకొర త్రిభువనా ♦ పన్నివార
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 16

సీ॥ గతినీవెరమ్ము మా ♦ పతివైతి వికలెమ్మ
కోరికలిమ్ము భ ♦ క్తులదె సొమ్ము
దయఁగనంగదె మమ్ము ♦ దాసులమతివమ్ముఁ
జేయకు ననునమ్ము ♦ సిరులఁదెమ్ము
మమ్మానకొమ్ము నీ ♦ మహిమను భువిఁజిమ్మ
మహితయశమ్ముఁ గా ♦ పాడుకొమ్ము
సకలకష్టౌఘమ్ము ♦ సమయింపఁ జాపమ్ము
ననుగూర్పుము శరమ్ము ♦ వినయమిమ్ము

తే॥ గీ॥ ఘనగుణంబులప్రోడవు ♦ గమ్ముఁ మమ్ము
భూరిసుఖములఁదేల్చు మ ♦ నారతమ్ము
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 17

సీ॥ నియతదయాపాంగ ♦ నీలమేఘశుభాంగ
చికురోపమితభృంగ ♦ నికరరంగ

కనదరాతివిభంగ ♦ వనధికన్యాసంగ
ఘనసుగుణోత్తుంగ ♦ ఖగతురంగ
శర్వధనుర్భంగ ♦ శయనీకృతభుజంగ
జితసహస్రాసంగ ♦ ధృతరథాంగ
భార్గవోన్నతిభంగ ♦ పాలితమాతంగ
జాతరూపమయాంగ ♦ సత్ప్రసంగ

తే॥ గీ॥ దళితకలికాలతిమిరప ♦ తంగమంగ
ళోత్తమానంతమణికిరీ ♦ టోత్తమాంగ
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ ♦ విశాలభావ. 1

సీ॥ ఇందిరాసతిమూపు ♦ నందొక కేలుండ
నొకట లీలాంబుజం ♦ బూఁగుచుండ
సిగఁజుట్టఁజాలని ♦ చికురబృందము గండ
భాగంబులను నాట్య ♦ మాడుచుండ
మందస్మితం బింద్ర ♦ మణిపర్వతముదండఁ
బండువెన్నెలపసల్ ♦ చెండుచుండ
కౌస్తుభమాణిక్య ♦ కలితవజ్రపుదండ
యుద్యదర్కశతంబు ♦ నొంచుచుండ

తే॥ గీ॥ మందమారుతకంపిత ♦ మహా శిఖండ
దామమాదలసుప్రభల్ ♦ దనరుచుండ
నెదుట సాక్షాత్కరించు నా ♦ మదికినిండ
ప్రమదమొనఁగూడఁ బాలిత ♦ పద్మజాండ

సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 19

సీ॥ సర్వలోకాధార ♦ గర్వితారివిదార
జితమన్మథాకార ♦ శ్రుతివిహార
కాలాంబుధరగాత్ర ♦ కమలాప్తశశినేత్ర
శివనుతచారిత్ర ♦ శ్రీకళత్ర
దీనరక్షణదక్ష ♦ మానితమునిపక్ష
కౌస్తుభమణివక్ష ♦ ఖలవిపక్ష
తిలసుమసమనాస ♦ దీప్తకాంచనవాస
కమనీయదరహాస ♦ కలినిరాస

తే॥ గీ॥ పూర్వభవపూత వసుదేవ ♦ పుణ్యజాల
భువనమోహన ఛిద్రోర్ధ్వ ♦ పుండ్రఫాల
యేల మమ్మేల జాగు గో ♦ పాలబాల
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 20

సీ॥ భవభయంబులకు మీ ♦ భక్తిభావమె మందు
వనధిజగలదు నీ ♦ వక్షమందు
ననితరసౌలభ్య ♦ మైన యశంబాదు
సర్వేశ పదునాల్గు ♦ జగములందుఁ
బాండవేయుని ప్రాణ ♦ పరిరక్షణమునందుఁ
బ్రతినఁబూనితి ధర్మ ♦ సుతునిముందు

కుబ్జ చందనమిచ్చి ♦ కోరెను మీపొందుఁ
గన్పింపరాదె ని ♦ గ్గనులఁగందు

తే॥ గీ॥ వెతకిచూచిన నీసాటి ♦ వేల్పు లెందు
నుందు రఖిలంబు నీవె మా ♦ కిందునందు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 21

సీ॥ ఘనభుజాంతరసీమఁ ♦ గాపురంబుండిన
లక్ష్మి నిశ్చలతటి ♦ ల్లతికగాఁగ
నను నన్మియున్నచోఁ ♦ గనరఘూఘుంబను
శ్రీసూక్తిసాంద్ర గ ♦ ర్జితముగాఁగ
నంగదకోటీర ♦ హారప్రోతవిచిత్ర
మణిరుచుల్బలవైరి ♦ ధనువుగాఁగ
జితతమాలశ్యామ ♦ లతమైన తిరుమేని
ప్రభమృదుప్రావృడ ♦ భ్రంబుగాఁగ

తే॥ గీ॥ వేగవేంచేసి భవదను ♦ రాగవృష్టి
సల్పి మత్స్వాంతసస్యశో ♦ షణ మడంప
రాదె రారాదె యనుకంప ♦ లేదెవాదె
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 22

సీ॥ అపరాధియనక కా ♦ కాసురుం దయఁజూచి
కీర్తినొందితివన్న ♦ కింవదంతి

మలినవ్రతుఁడైన ♦ మాలిని యనువానిఁ
గైకొంటివనెదు నీ ♦ ఘన యశంబు
ఆజన్మపాపిష్ఠుఁ ♦ డైన యజామిళు
రక్షించితివను పు ♦ రాణగాథ
సంగనాలంపటుం ♦ డై మలిమ్లుచుఁడైన
యజ్ఞదత్తుఁ బ్రోచి ♦ నట్టివార్తఁ
తే॥ గీ॥ గల్లగానెంతు మమ్మేల ♦ నుల్ల ముల్ల
సిల్ల వేంచేయకున్న శ్రీ ♦ వల్లభవిను
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 23

సీ॥ వాత్సల్యమున నీకు ♦ వన్నెఁ గూర్చినవాఁడు
ప్రహ్లాదుఁడే గదా ♦ పద్మనాభ
అభయదానమున నీ ♦ యశము నిల్పినవాఁడు
రావణానుజుఁడెగా ♦ రఘుకులేంద్ర
ఆర్తిహరత్వమం ♦ దలగజనాథుఁడే
గద పేరుదెచ్చిన ♦ ఘనగుణాఢ్యుఁ
డౌదార్యమునఁ బెద్ద ♦ యని లోకములలోనఁ
జాటిచెప్పినది పాం ♦ చాలిగాదె
తే॥ గీ॥ పతితపావన బిరుదంబుఁ ♦ బట్టుపట్టి
జగతినిల్పుట నాబోటి ♦ జనులుగారె
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 24

సీ॥ శరణాగతత్రాణ ♦ బిరుదంబునకు హాని
గల్గు నాపై దయ ♦ గలుగకున్న
నఖిలపాపధ్వంసి ♦ వని బలుఁ డొకఁడైన
నసదృశభక్తి నా ♦ కొసఁగకున్న
నాపదుద్ధారకుం ♦ డను యశోవిభవంబుఁ
గల్లగానెంతు న ♦ న్నొల్లకున్న
సకలలోకారాధ్య ♦ చరణుండవను పల్కు
మిథ్యయౌ దర్శన ♦ మీయకున్న

తే॥ గీ॥ వాదమిక నేల నేను నీ ♦ వాఁడనన్నఁ
గినిసి కరుణింపకున్న నీ ♦ కీర్తిసున్న
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ.

సీ॥ నిరతాన్నగోదాన ♦ నిష్ఠలౌ మనుజులఁ
గరుణింప నీకెంత ♦ ఘనతగల్గు
వేదవేదాంతార్థ ♦ విదులఁ జేరఁగఁదీసి
ప్రోచిన నీకేమి ♦ పొసఁగు కీర్తి
ప్రప్రొద్దు నీనామ ♦ మేమఱక జపించు
భక్తులఁగాచుటే ♦ పాటిగుణము
సుతసతీహితదూర ♦ మతులఁగాచిన నీకుఁ
దిరమౌనె పేరుప్ర ♦ తిష్ఠ లరయ

తే॥ గీ॥ కాచినను నన్ను నాబోటి ♦ కఠినమతులఁ
గావవలె పేరు రావలెఁ ♦ గాక నీకు

సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ 26

సీ॥ నిర్భయంబుగ దాస ♦ నివహంబు నినుఁ జేర
కుండఁ బెన్బాముపైఁ ♦ బండినావు
సిగ్గుచే నెవరు నీ ♦ చెంతఁజేరరటంచు
దార నురంబునఁ ♦ దాల్చినావు
శరణార్థు లనిశంబు ♦ నరుదెంతురనుభీతి
నడిసంద్రంబులో ♦ విడిసినావు
అండనుండినవాఁడు ♦ గుండె ఝల్లనిపోవ
భూతనాథుని మైత్రిఁ ♦ బొందినావు
తే॥ గీ॥ నీకు నీవెంచుఁ దిరుగాడ ♦ నేర్చినావు
కన్నులకుఁ జూపవైతి నీ ♦ వున్నతావు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 27

సీ॥ మాటిమాటికి బొంకి ♦ మహిఁ జరించెను నతి
కాముఁడు దుపకారి ♦ కాఁగలండె
యెవ్వేళలను భోజ ♦ నేచ్ఛతోఁ దిరుగాడు
బహ్వాశివలన యే ♦ పనులు ముగియు
నతివాంఛితాడనం ♦ బైన రసోచితం
బేయను స్త్రీలోలుఁ ♦ డేమిసేయుఁ
బరమపతివ్రతా ♦ భంగకరుండైన
పూరుషుఁ డేపాటి ♦ బుద్ధిశాలి

తే॥ గీ॥ అన్ని గుణములు శ్రీవారి ♦ యందుఁగలవు
గాన నెటుప్రోతువని నమ్మ ♦ కంబు నాకు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ.

సీ॥ అతికాముకుఁడవౌట ♦ కితర సాక్ష్యములేల
చాల్గొల్లపడుచుల ♦ జవ్వనంబు
ఒహ్వోశివనుటకై ♦ ప్రబలసాక్ష్యముగాదె
నిఖిలలోకములున్న ♦ నీయుదరము
స్త్రీలోలుఁడని చాటి ♦ చెప్పుటకై పారి
జాతాపహరణంబు ♦ చాలఁదో్ర-
ధరసతీవ్రతభంగ ♦ కరుఁడవౌటకు సాక్ష్య
ముల్గావె నీశిలా ♦ మూర్తు లరయ
తే॥ గీ॥ ఇంతఘనుఁడవు నీవని ♦ యే నెఱుంగు
దైన విడనాడఁజాల నీ ♦ యంఘ్రియుగము
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 2

సీ॥ అటుకులుదిని కుచే ♦ లాఖ్య భూసురవర్యు
నకుఁగూర్చి తైశ్వర్య ♦ నికరములను
భక్షించి యెంగిలి ♦ పండులాశబరికి
వశముఁజేసితివి కై ♦ వల్యపదవి
నలువదినాల్గు వి ♦ ద్యల నభ్యసించి సాం
దీపనిసుతుఁదోడి ♦ తెచ్చిపెట్టి

తటవీప్రదేశమం ♦ దన్న మర్పించిన
మునిపత్నులకు భక్తి ♦ ముక్తు లిడితి
తే॥ గీ॥ ఎవరిఁ బ్రోచితొ ప్రతిఫల ♦ మేమిలేక
లంచగొండివె నీవెప్పు ♦ డెంచిచూడ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 30

సీ॥ నిజసోదరినిబట్టి ♦ విజయు రక్షించితి
వంతియేగాని యిం ♦ కెంత కరుణ
తల్లిదండ్రులచెఱఁ ♦ దప్పించుటకుఁ గంసు
నడఁచితి వదియు భ ♦ క్తావనంబె
జాయాపహరణ రో ♦ షముచేతఁ బౌలస్త్యుఁ
బరిమార్చి తది జగ ♦ ద్భద్రగుణమె
బాణునికరములం ♦ బడఁద్రుంచి పౌత్రుని
గొనివచ్చుటెంత లో ♦ కోపకార
తే॥ గీ॥ మహహా నీకైనవారల ♦ నాదరింతు
వెవరు నీగుట్టుఁ దెల్పరే ♦ విశ్వమందు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 31

సీ॥ వావిఁదప్పఁగఁ బెంప ♦ వలదని మేనత్త
మొత్తుకొన్నను బోని ♦ మొరటుతనము
వినుగాలయవనుండు ♦ నిలుమని పైకొనఁ
బఱువిడిచప్పటి ♦ పిఱికితనము

విందారగించి సం ♦ క్రందను పీటిలో
ద్రోహివై చేసిన ♦ దొంగతనము
నవమానమనక వ ♦ ల్లవకామినుల పొందుఁ
గోరి చరించిన ♦ కొంటెతనము
తే॥ గీ॥ గుట్టుగానుండె నన్ను జే ♦ పట్టవేని
బట్టబయలుగఁజేతు నీ ♦ బెట్టు విడుము
సురుచిరవిలాస లకునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 32

సీ॥ పల్మాఱుమగధాధి ♦ పతి పోరఁదఱిమిన
నెన్నఁడువిడవు నీ ♦ కున్న బెట్టు
అన్నలమిన్న నీ ♦ సన్నుతాంగికి రుక్మి
చెడకయుంచితివి నీ ♦ చెంతఁ గుట్టుఁ
బరులువిన్నను నవ్వ ♦ దురని లోలోమ్రింగి
తిరిగదుబ్బందచేఁ ♦ దిన్నతిట్టు
నారడిఁబుచ్చితి ♦ వాపగాతనయుపై
నల్గిచక్రముఁ బూన ♦ ననిన యొట్టు
తే॥ గీ॥ రట్టుఁజేయరె యితరుఁడై ♦ నట్టులైన
స్వామివైనందుచే నీకు ♦ సాగిపోయె
సురుచిరవిలాస లకునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 3

సీ॥ రాకపోకలెఱుంగ ♦ రాక వర్తిలుచుండు
భార్యగల్గినవాని ♦ బ్రతుకదెంత

నిష్ఠాత్ములనుఁబట్టి ♦ నిరతము బాధించు
తనయుఁడబ్బినవాని ♦ ఘనత యెంత
నిమ్నాభిముఖియగాచు ♦ నిచ్చలుఁదిరుగాడు
కూఁతురుండినవాని ♦ గొప్పయెంత
గ్రామదాహకుఁడౌ ది ♦ గంబరితో మైత్రి
సల్పుచుండెడివాని ♦ సరసమెంత

తే॥ గీ॥ వరుసనివియన్ని యేలిన ♦ వారియందె
కలవు కల్గిన భువనైక ♦ కర్త వనిరి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 34

సీ॥ హలముసలంబుల ♦ నన్న భాగము వైచి
పంచాయుధములు గ్ర ♦ హించినావు
అసితాంబరము నీది ♦ హాటకాంబరము నా
దనుచు నేర్పునఁ జెపితి ♦ వన్న కీవు
నా భాగమనుచు ర ♦ త్నాకరంబుననుండి
యొసఁగితి పురినన్న ♦ కొక్క తావు
సామాన్యమణిహార ♦ సామగ్రి సహజున
కొసఁగి కౌస్తుభముఁ గై ♦ కొంటి వీవు

తే॥ గీ॥ నిన్ను సాదృశ్యముగ నెవ్వఁ ♦ డెన్నఁబోవు
దాయవిభజనమందు నా ♦ తప్పుఁగావు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 35

సీ॥ నారీవధా తాటకం ♦ బోరఁ గూల్చిననాఁడె
నీతిమార్గాసక్త ♦ రీతి తెలిసె
మారుతి రారాజు ♦ పోరాడునాఁడె నీ
ధర్మైకపక్షపా ♦ తమ్ము తెలిసె
మున్నిచ్చి కల్పభూ ♦ భుజము మ్రుచ్చిలునాఁడె
దానశౌండత్వ మం ♦ తయును దెలిసె
పాండునందన దౌత్య ♦ పదవినందిననాఁడె
సర్వాతిశాయిత్వ ♦ సరణి తెలిసె

తే॥ గీ॥ లోకములకెల్ల నిన్నిప్పు ♦ డేకతమునఁ
దెలిసి ప్రార్థించి బ్రతుకుటో ♦ తెలియవలసె
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 3

సీ॥ సుతుఁడెంతసుకృతియో ♦ మతిమంతులకు నల్ప
జీవితంబు ఘటింపఁ ♦ జేయుచుండు
సతియెంతనిర్దయా ♦ శాలినియో కోవి
దులు వేడఁ జూడకఁ ♦ దోలఁగుచుండు
కోడలెంతటి మహా ♦ కుత్సితాత్మయొగాని
కలవారిఁజూచినఁ ♦ గనలుచుండు
మామయెంత విషస్వ ♦ భావుఁడో జననాశ
తరుణమన్నను బొంగి ♦ పొరలుచుండు

తే॥ గీ॥ విదురపట్టదు నీకెప్డు ♦ నిఖలలోక
ప్రళయమనుమాట వినునంత ♦ వణఁకదెంత

పాపమోహాని మెంత ని ♦ ర్భాగ్యుఁడైన
నమ్మికొల్చునె నీయడ్గ ♦ దమ్ము లహహా
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 37

సీ॥ గొంతులో విషముంచి ♦ కొని మాటలాడు క
పాలియా మీ ప్రియ ♦ బాంధవుండు
గురుపత్నిఁగూడి తాఁ ♦ గొంటెయై దిరుగాడు
క్షయరోగియా మీకు ♦ స్యాలకుండు
తనకంటెఁబెద్దయగా ♦ తరుణికి మగఁడైన
యంగవిహీనుఁడా ♦ యాత్మజుండు
నీవుండ నితరుల ♦ నత్రిపైఁ దనభార
ముంచిన ప్రౌఢయా ♦ ముఱియుచుండు
తే॥ గీ॥ భార్య; తెలిసెను నీవారి ♦ వలన యుష్మ
దీయ సద్గుణసంపత్తి ♦ వేయునేల
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ ♦ విశాలభావ. 38

సీ॥ త్రోసివేయక మాటఁ ♦ దోయధి దయఁబూని
భువినొసంగినఁ గట్టి ♦ తివి పురంబు
నడిగినంతన కుబే ♦ రుఁడు ఋణంబిచ్చినఁ
బెండ్లాడితివి మహా ♦ పెద్దనుచుఁ
గలుములజవరాలు ♦ కాంతయైన కళాన
వాసిగంటివి ధన ♦ వంతులందు

నైనవారలు పెద్ద ♦ వని గౌరవముఁజూప
వల్లవజనచక్ర ♦ వర్తివైతి
తే॥ గీ॥ వేదిపదిమందితోఁ పాటు ♦ వాదమునకు
నైనఁ బిత్రార్జితంబు నీ ♦ కనఘచరిత
సురుచిరవిలాస లకునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 3

సీ॥ సవతితల్లికి సంత ♦ సముఁగూర్ప వనికేగి
తల్లిపై శోకాగ్నిఁ ♦ జల్లినావు
సర్వసర్వంసహా ♦ చక్రమేలు మటంచు
సహజుండు వేడ వే ♦ సారినావు
అతిబలుండగు వాలి ♦ నన్యాయమునఁద్రుంచి
బలహీను రవిజుఁ జే ♦ పట్టినావు
నినుగాంచి సంతోష ♦ నీరధినోలాడు
నవనిజం బరుషోక్తు ♦ లాడినావు
తే॥ గీ॥ ఏమిటీపెట్టి నడవడి ♦ స్వామివైన
నాదు పీవేమి యాలోచ ♦ నపరుఁడవొకొ
సురుచిరవిలాస లకునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 4

సీ॥ స్వల్పదానముఁగోరి ♦ సర్వస్వ మపహరిం
పఁగనెంచు టెంత సం ♦ పత్కరంబొ
వంచించి రాజన్య ♦ సంచయమును భైష్మిఁ
దోడితెచ్చు టదెంత ♦ దొడ్డతనమొ

బీదబాఁపనిఁగోరి ♦ పృథుకముల్బెట్టించి
కొని తినుటెంతటి ♦ గొప్పగుణము
ప్రణయవైరావేశ ♦ భరితమై యొప్పారు
పడఁతికి మ్రొక్కుటే ♦ పాటిఘనము
తే॥ గీ॥ తెలియ నేరికి తరము నీ ♦ దివ్యచిత్త
గతివిలాసము బ్రహ్మాండ ♦ తతులలోన
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 41

సీ॥ స్త్రీవచనంబుచే ♦ స్థిరతరంబౌ తాత
సకలసంపత్తికి ♦ స్వస్తి చెపితి
వొకపక్షిమాట తా ♦ వక మనంబున సమ్మి
నిర్ణయించితి శత్రు ♦ నిలయ మహాహ
ఒకకోతితో స్నేహ ♦ మొనరించి స్వమతాను
యాయిపై నాగ్రహ ♦ మందినావు
బుధశత్రుఁడగువాని ♦ బుద్ధుల నాలించి
జడమయునకు మ్రొక్కఁ ♦ జాలితీవు
తే॥ గీ॥ నీగుణంబులు వినుతింప ♦ నెవరితరము
సకలముడిగిన సన్న్యాసు ♦ లకునుదప్ప
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 42

సీ॥ పుత్రిని దయ్యాల ♦ పోతున కిచ్చితిఁ
గాపురంబేరీతిఁ ♦ గడపఁగలదొ

అనయము వైరుధ్య ♦ మునఁ బెనంగెడు భార్య
లిరువుర నిఁక నెట్లు ♦ లేలఁగలనొ
ఆత్మజుం డంగనా ♦ దౌత్య జీవనుఁడయ్యె
నీ యపకీర్తి నే ♦ నెట్లు సైతు
శ్వశురుఁడేకాలంబు ♦ జడనిధియైయుండెఁ
గష్టసౌఖ్యము లేరి ♦ కడను దెల్పు

తే॥ గీ॥ దనుచు వైరాగ్యమును జెంది ♦ మనమునందుఁ
జాముపైఁ బవ్వళించితే ♦ స్వామి నీవు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 4

సీ॥ స్వాంతమందున దేవ ♦ తాంతరంబును వీడి
భజియింప మిము బహు ♦ భక్తిఁబొంగి
యొకనాటికైన న ♦ మ్మిక పరీక్షించుటల్
మానకుంటివటంచు ♦ మదిగలంగి
తలఁచినంతనె యిష్ట ♦ తమములౌ వస్తువుల్
దండ్రియీయకయున్నఁ ♦ దనయుభంగి
నభిలషించినవేళ ♦ నరసి కామ్యార్థముల్
భర్తయొసఁగకున్న ♦ భార్యభంగి

తే॥ గీ॥ నంబుజాతాక్ష నే స్వతం ♦ త్రంబువలన
నంటి నినుఁ గొన్నిమాట ల ♦ న్నింటి మదిని
నిల్పి గనలకు నా మనో ♦ నిశ్చయంబు
సర్వమెఱుఁగవె దేవతా ♦ సార్వభౌమ

సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 44

సీ॥ జనకుఁడట్టైశ్వర్య ♦ సంపన్నుఁడైయున్న
సుతుఁడొందఁగారాని ♦ శుభమదేది
పతివయోభాగ్యరూ ♦ పములుండి వశుఁడైన
సతిపొందఁగాలేని ♦ సౌఖ్యమేది
సార్వభౌముఁడు వేద ♦ శాస్త్రానుచరుఁడైన
ప్రజవడయఁగలేని ♦ భాగ్యమేది
అఖిలకళావిదుం ♦ డాచార్యుఁడైయున్న
గృహమేధిఁగూడని ♦ మహిమయేది
తే॥ గీ॥ సర్వశేషివి నీవు మా ♦ స్వామివైతి
వెందు మే మొందరాని యా ♦ నందమేది
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 45

సీ॥ అణువునం బరమాణు ♦ వౌచు మహత్తునం
దతి గొప్పవై వెల్గు ♦ నతఁడెవండు
అఖిలాండకోటి బ్ర ♦ హ్మాండ సృష్టిస్థితి
ప్రళయకర్తుండగు ♦ ప్రభువెవండు
ప్రథితవేదాత్మక ♦ ప్రణవకారణవర్ణ
వాచ్యుఁడై చెలువొందు ♦ వాఁడెవండు
భవపద్మసంభవ ♦ ప్రముఖులౌ యమరులఁ
గనుసన్నలను నిల్పు ♦ ఘనుఁడెవండు

తే॥ గీ॥ ఆదిమధ్యాంతరహితుఁడ ♦ యతఁ డెవండు
నీవుగాకన్యుఁ డొకఁడు ♦ నిరుపమాన
సురుచిరవిలాస లకునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 46

సీ॥ స్వర్ణది నీపాద ♦ సరసిజోద్భవమయ్యెఁ
బల్కంగలారె శ్రీ ♦ పాద మహిమ
పరమేష్ఠి నీ నాభి ♦ పద్మమం దుదయించె
నుదరసంపద నెన్నఁ ♦ గ దరమాన
చంద్రుండు నీ మనో ♦ జాతుఁడై వెలుగొందె
నాత్మవైశద్య మే ♦ మని వచింత్రు
లోకబాంధవుఁడు నీ ♦ లోచనభవుఁడయ్యెఁ
దరమె వీక్షణభాగ్య ♦ గరిమఁబొగడఁ
తే॥ గీ॥ గవులు గుమిగూడి వేయేండ్లు ♦ కష్టపడిన
నీకు సముఁడవు నీవెపో ♦ నిశ్చయముగ
సురుచిరవిలాస లకునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 47

సీ॥ ఆత్మేశ్వరుండవై ♦ యలరెదు నీకంటెఁ
బరుఁడెవ్వఁడీ లోక ♦ ప్రతతికెల్ల
విశ్వాత్మకుండవై ♦ వెలసిన నిను వీడి
యెవనిలో లయమగు ♦ భువనపంక్తి
భవదీక్షణాత్తవై ♦ భవులయ్యె బ్రహ్మాదు
లభవయుష్మత్సమా ♦ భ్యధికు లెవరు

నీకంటె నెవ్వఁడీ ♦ నిగమ మహారణ్య
సంచారలభ్యుఁడౌ ♦ శాశ్వతుండు
తే॥ గీ॥ సకలచేతన రక్షణో ♦ త్సాహపరవ
శుండవీ వొక్కరుఁడవె వే ♦ తండవగద
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 48

సీ॥ పరమయోగులకైనఁ ♦ బట్టంగరాని ని
న్నతివ యొక్కతె ఱోటి ♦ కంటఁగట్టె
సిరియైన నీయాగుఁ ♦ జెందని వాల్లభ్య
పదవి నొందిరి గొల్ల ♦ పడుచు లహహ
బ్రహ్మలకునైనఁ ♦ బడయంగరాని నీ
పరిచర్యనందె గో ♦ పాల సుతులు
మహనీయ దుర్లభ్య ♦ మగు భవద్దర్శన
మా భీరకరతలా ♦ మలకమయ్యె
తే॥ గీ॥ వారి సౌభాగ్యమో లేక ♦ వనజభవుని
వ్రాతనైనను దిద్దు శ్రీ ♦ వారి దయయొ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 49

సీ॥ ఆహారనిద్రల ♦ నైన విసర్జించి
లెక్కింపవచ్చు భూ ♦ రేణువులను
బహువిధశ్రమకోర్చి ♦ పల్కవచ్చును మింటి
చుక్కల నెన్నియో ♦ లెక్కవెట్టి

సాగరోదకబిందు ♦ సంతతిఁ గట్టించి
లెక్కసేయఁగవచ్చు ♦ నిక్కముగను
దేవాధిదేవ నీ ♦ దివ్యమంగళగుణా
వళి మామకీన దు ♦ ర్వారకలుష
తే॥ గీ॥ ములను గణియించి తెల్పఁగా ♦ నలవియగునె
ధాతకైనను బ్రమథ సం ♦ త్రాతకైన
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 50

సీ॥ నిష్కాములై మిమ్ము ♦ నిరతము సేవించు
పరమభక్తులకెల్లఁ ♦ బాడికుండ
సర్వస్వమును భవ ♦ త్సాన్నిధ్యమే యను
ఘనులకెల్లరకు బం ♦ గారుకొండ
ముక్తికాంతా మన ♦ శ్శక్తి సంహారశీల
మగు భవజ్జనుల ము ♦ త్యాలదండ
శమన సైనిక ధైర్య ♦ శౌర్యంబులను మాపి
పాఱఁదోలఁగజాలు ♦ పట్టుజండ
తే॥ గీ॥ శత్రుజనమారణోత్క్లిష్ట ♦ చాపదండ
మార యేమందు దేవర ♦ వారి యండ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 51

సీ॥ ద్రోణిబాణాగ్ని సం ♦ తప్తుఁడై పసిపాప
ప్రాణముల్ వేఁగిచేఁ ♦ బడసెఁ దొల్లి

ఎందుచే ధర్మజుం ♦ డేడు దీవుల నేలెఁ
దన యశశ్చంద్రిక ♦ ధరణిఁజల్లి
ధ్రువుఁడెటులొందె వా ♦ గ్ధవ ముఖ్య గీర్వాణ
సమితి చేరనిచోటు ♦ సంతసిల్లి
సకలబ్రహ్మాండ సం ♦ క్షుపిత పాపౌఘము
స్ఫ్రిథఁగాంచె నెందుచేఁ ♦ బాలవల్లి

తే॥ గీ॥ అట్టి భవదీయ సరసద ♦ యామతల్లి
కాదె దాసులపాలిటి ♦ కల్పవల్లి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 52

సీ॥ మన్నుఁదింటి వటంచు ♦ మున్ను నిన్ను యశోద
దండించె నా సతి ♦ ధైర్యమెంతొ
నందుండు నిన్నాల ♦ మందలఁగాయఁగా
నియమించె నాతని ♦ నేర్పదెంతొ
వెన్నముచ్చని గొల్ల ♦ కన్నియల్నినుబట్టి
బంధించిరట వారి ♦ బలమదెంతొ
గురుపత్ని కట్టులు ♦ గొట్టి తెమ్మని పంపెఁ
దలపోయ నామె స్వా ♦ తంత్ర్యమెంతొ

తే॥ గీ॥ భక్త్యధీనుండవగుటచే ♦ శక్తికల్గి
చేసిరానాడు వారిట్టి ♦ చేష్టలహహ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 53

సీ॥ రాజ్యార్థులై మిమ్ముఁ ♦ బ్రార్థించువారికిఁ
గరిపురీశుఁడు యుధి ♦ ష్ఠిరుఁడె సాక్షి
పుత్రార్థులై మిమ్ముఁ ♦ బూజించువారికిఁ
దరుణీలలామ యు ♦ త్తరయె సాక్షి
సౌఖ్యార్థులై మిమ్ము ♦ శరణనువారికి
ఘనుఁడైన యా విభీ ♦ షణుఁడె సాక్షి
మోక్షార్థులై మిమ్ము ♦ పేక్షించువారికి
ఖట్వాంగభూమి పా ♦ గ్రణియె సాక్షి

తే॥ గీ॥ సిరులు నిను గోరి యనిశము ♦ సేవఁ జేయు
చుండువారికి ధరఁ గుచే ♦ లుండె సాక్షి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 54

సీ॥ భవదీయ దివ్యనా ♦ మప్రభావోత్కర్ష
దాక్షాయణీ ప్రాణ ♦ ధవుఁ డెఱుంగు
త్వత్పాద సరసిజా ♦ త పరాగమాహాత్మ్య
మతిపూత గౌతమ ♦ సతి యెఱుంగు
తమ నిగ్రహ ప్రసా ♦ దముల వైఖరి భక్తి
పరుఁడైన యాపగా ♦ వరుఁ డెఱుంగు
మీ సత్య శేముషీ ♦ భాసురలీల లా
దశకంధరుని సహో ♦ దరుఁ డెఱుంగుఁ

తే॥ గీ॥ గాక దేవర కల్యాణ ♦ ఘనగుణౌఘ
మహిమఁ దెలియంగ నేర్చునే ♦ మాదృశుండు

సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ ♦ విశాలభావ. 55

సీ॥ ఇఁక ప్రాణముల్నిల్వ ♦ వోక తృణంబనుదాఁక
వారణేంద్రుని గావ ♦ వచ్చినావె
రారాజు సభలోఁ బ ♦ రాభవించినదాఁక
ద్రౌపదిఁ బ్రోవఁగాఁ ♦ దలఁచినావె
అన్నచేఁ దన్నులు ♦ తిన్నదాఁక విభీష
ణునిపై దయారస ♦ మూనినావె
పినతల్లి వెళ్ళఁగొ ♦ ట్టినదాఁక యాత్రాన
పాదిని గరుణఁ గా ♦ పాడినావె

తే॥ గీ॥ భక్తజనులకు ముం దహం ♦ భావ ముడిపి
కడకు రక్షించుచుందు వో ♦ కమలనాథ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 56

సీ॥ ధృతశిరస్తటవిష ♦ ప్రతతుఁడై చెలొంగు
పురుషుఁడా మీ భార ♦ మూనువాఁడు
సతతరంధ్రాన్వేష ♦ రతుఁడై ప్రవర్తిల్లు
పురుషుఁడా మీ భార ♦ మూనువాఁడు
వినువేళఁ గనలేని ♦ గనువేళ వినలేని
పురుషుఁడా మీ భార ♦ మూనువాఁడు
వక్రగాముల కెల్ల ♦ వల్లభుఁడైయున్న
పురుషుఁడా మీ భార ♦ మూనువాఁడు

అఖిలజగత్ప్రాణ ♦ హారియై జీవించు
పురుషుఁడా మీ భార ♦ మూనువాఁడు

తే॥ గీ॥ ఆదినుండియు శేషుఁడే ♦ యను తలంపు
చేత నిక్షేపరాయఁడా ♦ యీతగాని
యందు నీ సర్వభారంబుఁ ♦ బొందుపఱచి
సాక్షివై చూచుచుంటివే ♦ జాయతోడ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 57

సీ॥ ఆస్యవివరమునం ♦ దఖిల ప్రపంచంబుఁ
జూపింపఁగ యశోద ♦ చోద్యమందె
కార్చిచ్చు మ్రింగుట ♦ గ్గమలారఁగాంచి గో
పరిపాలకుల్మహా ♦ ప్రౌఢుఁడనిరి
కాళియోరగు ఫణా ♦ గ్రములఁ దాండవకేళి
సల్పుచో లోకుల ♦ సాధ్యుఁడనిరి
తననపాంపతిలోక ♦ మునునుండి కొనితాగ
నందుండు నిరుపమా ♦ నందుఁడయ్యెఁ

తే॥ గీ॥ గాని నిను సర్వకారణ ♦ కారణుండ
వనుచు మదినమ్మి గొల్చిన ♦ వారలేరి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ ♦ విశాలభావ. 58

సీ॥ రారశౌరి యటంచుఁ ♦ జీరి నిన్నుద్దాడె
నందుని భాగ్య మే ♦ మందునో కొ-

త్వచ్ఛరీర రజోంకి ♦ తముఁ జేసికొనె మేను
నందునిభాగ్య మే ♦ మందునో కృ-
వచ్చిరానట్టి నీ ♦ వాక్యంబు లాలించె
నందునిభాగ్య మే ♦ మందునో కృ-
భవదుపగూహన ♦ పారవశ్యమునొందె
నందునిభాగ్య మే ♦ మందునో కృ-

తే॥ గీ॥ ఎన్ని జన్మలఁ జేసిన ♦ పుణ్య మతనిఁ
జేర నినుఁ బెంచఁగల్గెనో ♦ చెప్పనగునె
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 59

సీ॥ స్తనములం గాకోల ♦ మునుబూని పాల్ద్రావఁ
జేసిన కుమతి కి ♦ చ్చితివి మోక్ష
మభవ యుష్మచ్ఛత్రుఁ ♦ డౌ శిశుపాలు నై
క్యముఁ జేసికొంటి వీ ♦ వాత్మయందు
మీ పేరు విననని ♦ మేదినిఁ దిరుగు ఘం
టాకర్ణు పాప మ ♦ డంచి తహహా
నీ ప్రాణముల్ద్రియ ♦ నెంచి రప్పించిన
శుంఠ కిచ్చితివి వై ♦ కుంఠపదవి

తే॥ గీ॥ శాత్రవుల కైన నీ విట్టి ♦ సౌఖ్య మొసఁగ
మఱుఁగుఁ జేరినవారి కే ♦ మరుదు భువిని
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 60

సీ॥ లోకంబు లుదరంబు ♦ లోనఁ గల్గిన నీకు
వసుదేవు గృహమె ని ♦ వాసభూమి
నిఖిలకారణుఁడవై ♦ నెగడు నీ కా యశో
దా నందులే తల్లి ♦ దండ్రు లహహ
పాలకడలిలోనఁ ♦ దేలియాడెడు నీకు
బలకరంబే గొల్ల ♦ పడఁతి పాలు
చరణంబునగ్గంగ ♦ జననమొందిన నీకు
శుచియొసంగెనె గర్గ ♦ సుఘట జలము

తే॥ గీ॥ ఏమిచిత్రము నీ కథ ♦ లెవని కెఱుక
భక్తమందార ధృతలోక ♦ భారధీర
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 61

సీ॥ పురిటింటిలోఁ దల్లి ♦ పుత్రులంబోలె స
ద్భక్తాళి నరసి కా ♦ పాడుచుంట
అఖిలకష్టములు నీ ♦ వనుభవించుచునైన
దాసుల కభిలషి ♦ తంబు లిడుట
జనకుండు సుతు నప ♦ చారంబుకైవడిఁ
బరమభక్తుల దోష ♦ మరయకుంట
లేగను వెన్నంటి ♦ యేగు ధేనువుమాడ్కి
సేవకతతివెంటఁ ♦ బోవుచుంట

తే॥ గీ॥ తగియె దేవరవారికే ♦ తమనుబోలు
పోషకుండేడి పదునాల్గు ♦ భువనములను

సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 62

సీ॥ కృష్ణత్వమునమించెఁ ♦ గిసలయాధరి భవ
త్కుచ సుందరంబు నే ♦ కవి వచించు
నచ్యుతత్వముఁ బొందె ♦ నంగన నీ పయో
ధరము లౌన్నత్య మొం ♦ దనుచుఁ జెప్పు
భుజగపర్యంకత్వ ♦ మును బొందె నతివ నీ
యుదర మెట్లు నుతించు ♦ మదనుఁ డైన
నీ శరీరము హృషీ ♦ కేశత్వము వహించె
సుందరి నీ యంద ♦ మెందుఁ గల్గు

తే॥ గీ॥ ననుచుఁ గులటలఁ బొగడుచు ♦ ననుదినంబు
జారుఁ డైనను మోక్షంబుఁ ♦ జూఱఁగొనఁడె
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 63

సీ॥ చదియింతు మీా దివ్య ♦ చరణయుగ్మము నమ్మి
నినుగాంచి యభ్రమే ♦ యనును నమ్మి
సలిపించితివి కౌర ♦ వులపైన నొక దొమ్మి
పాండుపుత్రులతోటి ♦ పాటుకమ్మి
గర్వంబువిడదె నీ ♦ కన్గవఁగనిదమ్మి
దాపుఁజేర్పఁగ రాదె ♦ దయనుజిమ్మి
నినుఁగాక నితరుల ♦ నే స్తుతింపను సుమ్మి
విన్నపమాలింప ♦ వేగరమ్మి

తే॥ గీ॥ భక్తిధనమును వాంఛించి ♦ భావమిమ్మ
వసుధఁ దిరుగుట నీ కల ♦ వాటు లెమ్మ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 64

సీ॥ సకలవారిచరాళి ♦ చరియింప ధృతిఁదూలి
మున్నీటిలోఁదేలి ♦ మున్గఁజాలి
భుజగలోకంబెల్ల ♦ భుగభుగధ్వనివల్లఁ
దల్లక్రిందై తల్ల ♦ డిల్లి డుల్ల
దుమికిసంతసన పొంగి ♦ తోయరాశి చెలంగి
నలువైపులఁ గలంగి ♦ కలయనింగి
సోమకాసురుఁ దొట్టి ♦ సుఖలీల మెడఁబట్టి
ప్రాణముల్వీడఁగొట్టి ♦ వడసినట్టి
తే॥ గీ॥ త్రయిఁ బ్రసాదింపవే మున్ను ♦ ధాతృ వార్తి
మాపి లోకైకకీర్తి శ్రీ ♦ మత్స్యమూర్తి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 65

సీ॥ పాలమున్నీరొక్క ♦ భాండమై వెలుగొంద
మహితాద్రియూపమై ♦ మాఱ్పునొంద
ఫణిపతిరజ్జువై ♦ పరిణామమును జెంద
లోకముల్పదునాల్గు ♦ లోనఁ గుంద
తమతమ హాస్తము ♦ ల్దారుమారై కందఁ
ద్రచ్చుచుండఁగ దేవ ♦ దనుజులంద

రును గూడి నగము జా ♦ రుచునుండ నంగంద
నిలిచి సంప్రార్థింప ♦ నీవు క్రిందఁ
తే॥ గీ॥ జేరి మూపునఁబూని య ♦ శేషభార
మమృత మొసఁగితి వౌర కూ ♦ ర్మావతార
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 66

సీ॥ గిరిమహీరుహాయుక్త ♦ ధరణినాకముఁరీతి
ముంచి సాగరమందు ♦ మించి నీతి
వీడి మిమ్మెదిరింప ♦ విబుధలోకారాతి
యైన హిరణ్యాక్షు ♦ నాత్మహేతిఁ
బడఁద్రుంచి దైత్యులు ♦ పార దిక్కులు భీతి
మాయు రేయన దేవ ♦ మనుజజాతి
సస్యాగ్రలగ్నతు ♦ షారబిందువుభాతి
వెలుఁగ దంష్ట్రాగ్రమం ♦ దిలమహాతి
తే॥ గీ॥ వైభవంబునఁ గన్పట్టి ♦ వసుధ లాఁతి
వారలందెల్ల భీతిభా ♦ వంబుఁబాతి
తమహా శ్రీమద్వరాహరు ♦ ద్రాబ్జసూతి
తుష్టికారణమైతివ ♦ రిష్టతాతి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 67

సీ॥ పుండరీకాక్షుఁడీ ♦ మండప స్తంభమం
దుండకుండిన నిన్నుఁ ♦ జెండి ఖండ

ఖాండముల్సేతు నా ♦ మండలాగ్రంబుతో
నుండు మర్భకయంచు ♦ మండి చండ
తాండవంబునఁ బద్మ ♦ జాండభాండమునిండ
గండఁడైయార్చి యు ♦ ద్దండదండ
శౌండుఁడై వసుకశి ♦ పుం డాత్మదోఃకాండ
మండితంబగు గదా ♦ దండతుండ

తే. గీ॥ మున హిరణ్యసభాస్తంభ ♦ మును వితండ
వాదియై మోదెఁ దెలియ కీ ♦ వందునుండ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 68

సీ॥ ప్రళయనిర్ఘాతరా ♦ వము నీసడింపఁజా
ల్పెళపెళధ్వని లోక ♦ ములఁ గలంప
లయకాలజనిత వ ♦ లాహకతతిలీలఁ
బాగ్రమ్మ భూనభం ♦ బులు చలింప
మిన్నంది భువిప్రాలు ♦ మిణ్గురులనుగాంచి
యసురుఁడు మృతి తప్ప ♦ దని తలంప
వనజాసనాది దై ♦ వతనికాయము భీతి
కలితమౌ భక్తి నం ♦ జలి ఘటింప
నరసింహరూపివై ♦ ధర హేమకశిపుని
యసువులాత్క్షణములో ♦ నపహరింపఁ
దరలికంబమునుండి ♦ దైత్యుని బరిమార్చి
తౌరదార ప్రహ్లాదుఁ ♦ డభినుతింప

తే॥ గీ॥ భక్తరక్షణపరత ని ♦ న్బరిఢవింప
సకలమునిపుంగవుల్గూడి ♦ సంతసింప
వితతకీర్తి వహింప సే ♦ వితనిలింప
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 69

సీ॥ అదితికశ్యపులకు ♦ నన్గుబిడ్డఁడవౌచుఁ
బుట్టి వారల పున్న ♦ మునసుబట్టి
వడుగువై పసుపుదో ♦ వతి కటీతటమునం
గట్టి యాష్ఢాసీచ ♦ కంబునెట్టి
బలిసలలిత యజ్ఞ ♦ నిలయము సుఖలీల
మెట్టి తచ్చిత్రంబుఁ ♦ గట్టిపెట్టి
త్రిపదవైశాల్య పృ ♦ థ్విని గోరి దానముం
బట్టి మోదముఃతో న ♦ భంబుఁబట్టి
తే॥ గీ॥ అంఘ్రియుగమున దివి భువి ♦ నణచిపట్టి
వసుధనిల్పక యతని యా ♦ వలకుఁగొట్టి
త్రిదశసామ్రాజ్య మన్నపైఁ ♦ దెచ్చికట్టి
తెంత చేసితో పొట్టివై ♦ యంతుముట్టి
పరుఁడెవండైనఁ గలఁడె నీ ♦ వంటి జెట్టి
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 70

సీ॥ జగతి రాజన్యవం ♦ శజులు దుర్మదులౌచుఁ
తిరుగ భూభారంబుఁ ♦ దీర్ప నేమ

మును బూని పరమపా ♦ వనమైన భృగుమహా
ముని వంశమున నీవు ♦ మొనసి జామ
దగ్న్యుండవై పుట్టి ♦ ధరణి ముయ్యేడుమా
ర్లఖిలాయుధములతో ♦ నమిత తామ
సమునొంది రాజవం ♦ శజులను వెంటాడి
నఱికి ప్రోవులువెట్టి ♦ నైజధామ

తే గీ|| మునకుఁ జేరితి వరిభీమ ♦ మునిలలామ
పతితజనపావనోద్దామ ♦ పరశురామ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 71

సీ|| సకలజగజ్జాల ♦ జనకుండవై కొన
లేంద్రుని సుతుఁడవౌ ♦ టెంతవింత
ప్రమథాధిపతి ధను ♦ ర్భంగశుల్క మొసఁగి
యింతిని గైకొను ♦ టెంతపంత
మటవులలోనఁ బ ♦ ర్యటనంబుసేయుట
త్రిదశశాత్రవుల క ♦ డెంత చింత
బలపరాక్రమశాలి ♦ బలభేది తనయున
కినతనూజుని మైత్రి ♦ యెంత వంత
పగవానితమ్ముని ♦ పై ననుగ్రహమూని
చెంతఁజేరఁగదీయు ♦ టెంత శాంత
మఖిలసేనలతో ద ♦ శాస్యుని బరిమార్చి
టింద్రాది దివిజుల ♦ కెంత సంత

తే॥ గీ॥ సమము మెఱుంగ వశంబె యీ ♦ జగతి నెంత
వారలకు నైన రఘుకులే ♦ శ్వర రవంత
సురుచిరవిలాస లకునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 72

సీ॥ యాదవకుల కల ♦ శోదధి పూర్ణసు
ధాకరమూర్తివై ♦ దనరి లీల
హాలగదాముసల ఖ ♦ డ్గాది దివ్యాయుధం
బులఁబూని హస్తినా ♦ పురముఁ గేలఁ
బెకలించి భూభా ♦ రకులను దునుమాడి
రైవతరాజాధి ♦ రాజ బాలఁ
బరిణయంబై యహా ♦ ర్పతి తనూజాతపై
నల్గి తద్దుర్ణయం ♦ బపుడె నేల
తే॥ గీ॥ పాలుజేసితి మధులోల ♦ నీలచేల
కదనరిపుజాలకాల శ్రీ ♦ కాంత పాల
సురుచిరవిలాస లకునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 73

సీ॥ దేవకియను వసు ♦ దేవుని పత్నియం
దావిర్భవించి మా ♦ యావిలోల
మానసులా యశో ♦ దా నందులను జేరి
వారిచేఁ బెంపుడు ♦ వడసి రాల
వానను గురియింప ♦ వాసవుఁ డపు డద్రి
శేఖర మెత్తి నీ ♦ చిఱుతవ్రేలఁ

గంసాది దుష్టరా ♦ క్షసులను హరియించి
మొనసి భీష్మకసుత ♦ న్మోహజాల
తే॥ గీ॥ బద్ధచిత్తను జేసితొ ♦ భర్మచేల
పరమకరుణాలవాల గో ♦ పాలబాల
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 74

సీ॥ భువనవిధ్వంసన ♦ ప్రవరులౌ రాక్షసా
ధముల నుక్కడఁగింపఁ ♦ దరుణమెంచి
తావకమహిమచేఁ ♦ దద్వధూజనమున
కసతీత్వ దుర్యశం ♦ బపుడె పంచి
నిత్యానుభవసిద్ధ ♦ నిర్జరౌఘ సమస్త
బాధలం దలఁచి కో ♦ పంబుఁ బెంచి
దానవహానుభంగిఁ ♦ దద్దైత్యవనము ని
మేషమాత్రమున భ ♦ స్మీకరించి
తే॥ గీ॥ అఖిలలోకంబులను గావ ♦ నవతరించి
తౌర బుద్ధస్వరూప మీ ♦ వధిగమించి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 75

సీ॥ సకలసంపజ్జాత ♦ జనకమౌ భవదీయ
చరణ నీరజభక్తి ♦ మఱపుఁజెంది
నిగమచోదిత ధర్మ ♦ నిర్ణయంబును వీడి
మధుచౌర్య వనితాభి ♦ మానమొంది

తిరుగాఁడ భుజను ♦ ల్గలియుగాంతమున నీ
వతులిత ఘోర కో ♦ పాగ్నిఁబొంది
అత్యున్నతంబైన ♦ హయము నధిష్ఠించి
ప్రాదినీసమచంద్ర ♦ హాసమంది

తే॥ గీ॥ కలికివై రాగనుంటివి ♦ యిలఁ గడింది
గుమినిజకాఁడ బాహుబ ♦ లము కొలంది
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ ♦ విశాలభావ. 76

సీ॥ శేషాద్రిశిఖర సం ♦ స్థితుఁడవౌ నీవు మా
యిలువేల్పువైయుండ ♦ నేమిభయము
శ్రీరంగపతివౌచుఁ ♦ జెల్వొందు నీవు మా
సేమమరయుచుండ ♦ నేమికొఱఁత
నిగమాద్రిపై నీవు ♦ నెలకొని మా గృహ
వైద్యుండవైతివే ♦ వాంఛగలదు
శాలిహోత్రాశ్రమా ♦ స్థాన నాథుండవై
గాచుచుంటివి మాకుఁ ♦ గలదె చింత

తే॥ గీ॥ భద్రగిరి తుంగశృంగాగ్ర ♦ భాగమందు
వెలసియుండియు నిను మదిఁ ♦ దలఁచుసంత
నాపదుద్ధారకుండవై ♦ యలరుచుందు
విహపరంబుల మాకిఁక ♦ నేమివలయు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 77

సీ॥ నందునకు సుతుఁడని ♦ నవనవోన్మేషమా
ప్రేమచే నిను బెంచి ♦ పెద్దఁజేసి
హితుఁడని గోపకు ♦ ల్సతతము నినుఁగూడి
బృందావనస్థలిం ♦ జెందియాడి
కందర్పశతకోటి ♦ సుందరుండని గొల్ల
పడుచులు నీపయి ♦ వ్భ్రాంతిఁజెంది
ప్రియసహోదరుఁడని ♦ ప్రేమచేఁ బాంచాలి
నినుగాంచి సంతసం ♦ బున మెలంగి

తే॥ గీ॥ ధన్యతము లైరిగాదె నీ ♦ తత్వ మరయ
కున్నవారల కెం దేమి ♦ కొఱఁతగల్గె
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 78

సీ॥ శశధరాన్వయమందు ♦ జన్మించి యాభీర
పతి సతీమృద్వంక ♦ పాళి నెక్కి
గొల్లముద్దియలిండ్ల ♦ నల్లరిఁ గావించి
దొంగవై పాలు పె ♦ రుంగు మెక్కి
కటితటంబునదట్టి ♦ గట్టిగా బిగియించి
కాళియోరగుతల ♦ ల్గదలఁద్రొక్కి
మొనసి గోపాల గో ♦ ధనములన్సృష్టించి
పరమేష్ఠి గర్వభా ♦ వంబుఁ జెక్కి

తే॥ గీ॥ సకలయోగీంద్ర హృత్పంక ♦ జములఁజొక్కి
మహిమ వెదచల్లి యిటనుంటి ♦ మాకుదక్కి

సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 79

సీ॥ అవనిజాప్రియముదావ ♦ హంబు నీ వాల్బొప్పు
దాసుల కిష్టార్థ ♦ దంబు ప్రాపు
ఖరదూషణాది రా ♦ క్షసమారకముత్థాపు
మొనసి మందరగిరి ♦ మోసె మూపు
అక్రూరునకుఁ జూపి ♦ తౌర నీ తొలిరూపు
భవదంఘ్రి సంసార ♦ భయముఁ బాపు
త్వత్తేజ మంబుజో ♦ ద్భవ ముఖ్యులకుఁ గాపు
చిరభక్తి యముని కిం ♦ కరుల నాపు

తే॥ గీ॥ నీ మహాశక్తి జగముల ♦ నేలనోపు
మాపు నీమూర్తిఁ గనులకు ♦ రేపుమాపు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 80

సీ॥ అణిమాదిదాయకుం ♦ డగు పార్వతీ మనో
రమణుఁడు మీ మిత్ర ♦ రత్నమైన
సకలసంపద్దేవ ♦ తాఖ్యచేఁ జెలువొందు
భార్గవి మీ ప్రియ ♦ పత్నియైనఁ
త్రిభువనసామ్రాజ్య ♦ విభవాధికారియౌ
పాకశాసనుఁడు మీ ♦ భ్రాతయైన
నవనిధిపరిపాల ♦ నాధ్యక్షుఁడౌ యక్ష
పతి భవత్కైంకర్య ♦ గతికుఁడైన

తే॥ గీ॥ బలిని యాచింప మీ కేఁగ ♦ వలసె నెవరి
నాదుకొందురు లేమియం ♦ దైనవారు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 81

సీ॥ ప్రహ్లాదు నటు బహు ♦ భంగుల బాధించి
భర్మకశిపుఁ డేమి ♦ బాగుపడియెఁ
పాండవులకు భంగ ♦ పాటుఁ గూర్చిన ధార్త
రాష్ట్రాగ్రజుం డెంత ♦ రాజ్యమేలె
వినయుఁ డైన విభీష ♦ ణుని దిరస్కృతుఁ జేసి
పౌలస్త్యుఁ డెన్నాళ్ళు ♦ బ్రతుకఁ గల్గెఁ
గోపంబుచే ముచు ♦ కుందుని తలఁదన్ని
కాలయవనుఁ డెన్ని ♦ గడియ లుండెఁ
తే॥ గీ॥ వసుధ రోజులుదీరిన ♦ వారలెల్ల
రిల్లె భవదీయులఁ దృణీక ♦ రించుచుంద్రు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 82

సీ॥ సరసశబ్దార్థ ల ♦ క్షణ మెఱుంగక కృతిఁ
గూర్చుట మీపేర ♦ గొప్ప తప్పు
త్రికరణశుద్ధిగా ♦ నొకపరియైన మీ
సేవఁ జేయక మనుట ♦ చెడ్డ ముప్పు
పెట్టుపోతలు లేక ♦ కట్టుకుంకల కొల్వ
చన్నజన్మలఁ జేసి ♦ కొన్న యప్పు

కవిజనధిక్కార ♦ కరణంబు తన యశ
స్సుందరీమణి తల ♦ క్రింద నిప్పు
తే॥ గీ॥ అభవ నీ భక్తితాపత్ర ♦ యంబు విప్పు
చెనటి సఖ్యంబు సుజ్ఞాన ♦ ధనముఁ గప్పు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 83

సీ॥ సతత గోదాన దీ ♦ క్షాపరుండగు నృగుం
డూసరవెల్లియై ♦ యుద్భవిలఁడె
అరమసామ్రాజ్య స ♦ ర్వాధికారము నొంది
పుట్టఁడే నహుషుండు ♦ భుజగమగుచు
నీ కెంత యభిమాన ♦ నిలయమైనను యుధి
ష్ఠిరుఁడు గాంచఁడె దండ ♦ ధరుని పురము
నారదసంయమి ♦ నారియై జన్మించి
వసుధలో సంతతి ♦ వడయలేదె
తే॥ గీ॥ ఎవరి ప్రారబ్ధమును ద్రిప్ప ♦ నెవరితరము
గాని పరిపూర్ణ కృప నీకుఁ ♦ గల్గియున్న
నెంత ప్రారబ్ధమైన మ ♦ మ్మేమిసేయు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 84

సీ॥ భక్తిమార్గమెఱుంగఁ ♦ బడఁజేయని యతండు
గురువుగా డొక పాడు ♦ దొరువుగాని

భవదీయనామ మై ♦ భవముఁ జాటని దొకఁ-
విద్యగాదది మోక్ష ♦ భిద్యగాని
భర్తతత్వమెఱింగి ♦ పల్కనేరకయున్న
భార్యగాదది ప్రాణ ♦ హార్యగాని
ధర్మమార్గముఁ దప్పి ♦ తగవుఁదీర్చునతండు
పెద్దగాఁడొక గ్రుడ్డి ♦ గద్దగాని

తే॥ గీ॥ నిమిషమాత్రంబు నిను మది ♦ నిల్పకున్న
నరుఁడుగాఁడొక వెఱ్ఱి వా ♦ నరుఁడుగాని
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 85

సీ॥ మంచిచెడ్డ లెఱింగి ♦ సంచరింపకయున్న
పురుషున కిహమందు ♦ భుక్తిసున్న
పౌరుగున జామాత ♦ పూని కాపురమున్న
భాగ్యవంతుల కెల్ల ♦ బ్రతుకుసున్న
దారిద్ర్యమున భార్య ♦ తగవులాడుచునున్న
నభిమానులకు జీవి ♦ తాశసున్న
పతిపరభామినీ ♦ రతులఁదేలుచునున్న
వనితాలలామకు ♦ వయసుసున్న

తే॥ గీ॥ సుతుఁడు చెడుగైన నిహపర ♦ గతులుసున్న
మిమ్ము మది నమ్మకున్న మో. ♦ క్షమ్ముసున్న
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 86

సీ॥ శిల్పి సంకల్పించి ♦ చేసిన శిల దివ్య
మంగళరూపమై ♦ మార్పుఁగొనదె
శుకమును దెచ్చి యో ♦ పికతోటి సర్వశా
స్త్రములు చెప్పిన నది ♦ చదువుకొనదె
హయమును శిక్షఁజే ♦ యఁగఁ దాళగతులకుఁ
దప్పక వర్తించి ♦ మెప్పుఁగనదె
కొండకోతినిబట్టి ♦ దండించి నేర్పిన
నిల చిత్రకృత్యము ♦ ల్నేర్చుకొనదె

తే॥ గీ॥ ధర మహాపాపినౌ నన్ను ♦ దాస దాస
కోటిఁ జేర్పఁగ యత్నించు ♦ కొనఁగఁదగదె
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 87

సీ॥ ఖలులలక్షలుస్వీరు ♦ గణముచేఁ దలఁదాల్పఁ
బడియు వక్రగుణంబు ♦ విడువకుండు
భృత్యవలి ప్తత ♦ న్మూర్ఖులు ముకురముల్
జనులనువ్యత్యయం ♦ బున గ్రహించు
దురు పానహంబులు ♦ దుష్కింకరులు స్నేహ
మందియు పదభంగ ♦ మొందఁజేయు
పక్షిగతత్వంబు ♦ నందియున్నను దుర్జ
నాంజనాకారంబు ♦ లరయరాదు

తే॥ గీ॥ ఇభము లతినీచమానసు ♦ లెపుడు దమకు
వృద్ధికారణమైన భూ ♦ భృద్విభగ్న

మునకె యత్నించుచుండు నీ ♦ భువి నిజంబు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 88

సీ॥ కాలాహినిజఫణా ♦ గ్రములనుండు గరంబు
సరగునఁ బిండఁగైఁ ♦ జాచినట్లు
బడబాగ్ని నవలీలఁ ♦ బట్టిమ్రింగుటకునై
నరుఁ డొక్కరుఁడు నోరు ♦ తెఱచినట్లు
ఆఁకొని గుహనున్న ♦ హర్యక్షముం జేరి
తజ్జటల్మొలివెట్టఁ ♦ దలఁచినట్లు
జ్వాలావిలోలమౌ ♦ కాలకూటవిషంబు
రుచిఁజూడ నువ్విళు ♦ లూరినట్లు

తే॥ గీ॥ గాదె మీపాదభక్తి సం ♦ కలితులైన
బుధుల కపకృతిఁగావింపఁ ♦ బూనియుంట
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 89

సీ॥ తపముసేయఁగఁ బర్వ ♦ తాగ్రభాగమువీడి
యూషరక్షేత్రముం ♦ దుండురీతి
యేలారజఃపూరి ♦ తేక్షు సారమువీడి
యతితిక్తరసముఁ ద్రా ♦ గతుకురీతి
ఘనరత్నఖచిత కం ♦ కణజాలమునువీడి
వన్నెగాజులు దాను ♦ గొన్నరీతి

షడ్రసోపేతమౌ ♦ శాల్యోదనమువీడి
జొన్నసంకటిఁగోరి ♦ తిన్నరీతి

తే॥ గీ॥ గాదె నిను వీడి యజ్ఞాన ♦ వాదులౌచు
నరులు దిరుగుట దేవతాం ♦ తరమునందు
మానసములుంచి ముక్తికై ♦ దీనబంధు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. ౯౦

సీ॥ కరుణాస్వభావుఁడై ♦ కష్టించి నను బెంచి
యొజ్జలకొలుపున ♦ కొప్పగించి
నేర్పించి సాహిత్య ♦ నిగమాగమంబులు
వరుస నన్నొకయింటి ♦ వానిఁజేసి
సతతము నావ్యథా ♦ సంతసంబులలోనఁ
జాలిన కూర్మితోఁ ♦ బాలుగొనుచు
ఋణమైన నన్వీడఁ ♦ జాలని మత్సహో
దరుఁడు శేషాచార్య ♦ వరుఁడులేని

తే॥ గీ॥ కొఱఁత నాకెట్లు దీర్పఁగాఁ ♦ దలఁచి యిపుడె
సంభ్రమంబున దేవర ♦ సన్నిధాన
మునకుఁ జేర్చితి వైహికం ♦ బులకుఁ బాపి
యింతలో నిట్లొనర్తువం ♦ చెఱుఁగనైతి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 91

సీ॥ తత్పుత్రులకుఁ జిన్న ♦ తన మింకఁ దీరలే
దని మది విశ్వాస ♦ మునిచినావె
భవదంకితముచేయఁ ♦ బడిన యీ శతకమం
తయు వినునట్లకైనఁ ♦ దాళినావె
గానరూపంబుగాఁ ♦ దా నొనర్చిన రామ
కథఁబాడఁ గొన్నాళ్ళు ♦ గడపినావె
ప్రణమిల్లి నీకు నేఁ ♦ బయనమై యరిగిన
నొప్పగింతలకైన ♦ నోర్చినావె

తే॥ గీ॥ ఇంతతొందరపడితి వి ♦ దేమి చిత్ర
మకట మత్ప్రియ సోదరు ♦ నవనిఁబావ
నెట్లు మ్రింగుదు నీ దుఃఖ ♦ మేమిసేతు
హరిహరీ యెంత దుష్కాల ♦ మరసిచూడ
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 92

సీ॥ ఇప్పించితివి ధరి ♦ త్రీశ్వరతతిచేత
నెనలేని గౌరవం ♦ బెపుడు సభలఁ
దెప్పించితివి సర్వ ♦ దిక్కులలోఁ బేరు
వైద్యలోకాచార్య ♦ వర్యుఁడనుచుఁ
గప్పించితివి మేనఁ ♦ గర్బురాంచలయుక్త
కౌశేయముద్దేవ ♦ క్రతువులందు
రప్పించితివి ప్రాజ్ఞ ♦ రాజిని మైత్రిచేఁ
దనచెంత కనిశంబు ♦ వినయమొప్ప

తే॥ గీ॥ అట్టి మామకసోదరుం ♦ డైన శేష
విబుధసత్తము నడఁబాపి ♦ వితతశోక
సాగరంబునముంచితే ♦ స్వామి నన్ను
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 93

సీ॥ త్వత్పార్షదులొకటి ♦ తరణిబింబోజ్జ్వలం
బగు విమానోత్తమం ♦ బందు నుంచి
సురదుందుభుల్మ్రోయ ♦ వరసిద్ధసాధ్య గం
ధర్వులు జయజయ ♦ ధ్వనులుసేయ
దరహాసముఖులౌచుఁ ♦ గరమనురక్తి రం
భాదులు దివ్యనా ♦ ట్యంబుసల్ప
తత్పుణ్యతతిఁ బురం ♦ దరుఁడు సంశ్లాఘించి
తలయూఁచి యెదురుగాఁ ♦ దరలిరాగ
క్రతుభుజుల్గుమిగూడి ♦ కైవారముల్సేసి
కూర్మితోఁ గురియింపఁ ♦ గుసుమవృష్టి
దశదిశల్వెలుఁగంగఁ ♦ దరణిబింబవిభేద
మొనరించి క్రమముగా ♦ నూర్ధ్వలోక
సముదయమును దాటి ♦ సర్వదేవాలభ్య
మై సనాతనమహాము ♦ నప్రమేయ
మహిమానుభూయమై ♦ మహితహేమవికార
ద్వారచతుష్టయా ♦ వరణగుప్త
మై విరాజిలుచుండి ♦ మహనీయ గోపుర
శతసహస్రముగల్గి ♦ సతతవికచ

హైమాంబుజాకర్ణ ♦ మగు సుధారససరి
చ్ఛతకోటిచే నలం ♦ కృతమునైన
దివ్యలోకముఁజేర్చి ♦ దేదీప్యమానకో
ట్యర్కాభమై యందు ♦ నలరుచున్న
తపనీయద్వాదశ ♦ తలయుతంబగు విమా
నోత్కరమునందు ♦ నునిచి నిత్య
సూరులు వెఱఁగొంది ♦ చూచి సంతోషింప
నపుడు దేవీభూష ♦ ణాయుధముల
నవధరించి పితామ ♦ హాది దైవత పరి
చర్యలందుచు శేష ♦ శయనమందు
వేంచేసియున్న మీ ♦ విమల పాదసరోజ
వరయుగ్మసన్నిధిం ♦ బరమపావ
నుని మత్సహోదరు ♦ నునిచినఁ గరుణార
సాయతాపాంగ ధ ♦ న్యాత్ముఁజేసి
దరహాసచంద్రికా ♦ ధవళితనిజతను
కాంతికాంతుఁడవై ♦ శాంతముగను
శోభవానని మీరు ♦ కూర్మితో నడుగంగ
భవదీయుఁడ నటంచుఁ ♦ బల్కి మోద
జలకణపరిపూర్ణ ♦ చక్షుఁడై ప్రణమిల్లి
నిగమోక్తసన్మంత్ర ♦ నిచయమునను
నుతియించి పరవశ ♦ మతుఁడై ద్వయంబను
సంధించుచున్న మ ♦ త్సహజుఁగాంచి

శ్యామలత్వ చతుర్భ ♦ జత్వాది లక్షణం
బులఁ బరమాదరం ♦ బున నొసంగి
భవదంఘ్రి కైంకర్య ♦ పదవిం బ్రసాదించి
కరుణించియుంచితే ♦ ఘనచరిత్ర
తలపోయ మా సహో ♦ దరుని శేషవిచక్ష
ణుని గూడినంగాని ♦ వనజనాభ

తే॥ గీ॥ శేషిశబ్దము నీయందుఁ ♦ జెంది సుస్థి
రంబుగాదని యనవస ♦ రంబునందు
నింతచేసితి కాఁబోలు ♦ నెంత యుక్తి
పరుఁడవో గాని నిన్నెట్లు ♦ ప్రస్తుతింతు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ ♦ విశాలభావ. 94

సీ॥ మీపాదచింతనా ♦ మృతవృష్టి లేక యీ
భవదావశోష నేఁ ♦ బాయఁగలనె
పరమేశ నీదివ్య ♦ భక్తిప్లవము లేక
యఘమహార్ణవపార ♦ మందగలనె
భవదీయ కైంకర్య ♦ భాస్కరప్రభ లేక
యజ్ఞానతమము నే ♦ నడఁచఁగలనె
త్వత్కథాసల్లాప ♦ దంభోళి లేక ష
డ్రిపునగంబుల సంహ ♦ రింపఁగలనె

తే॥ గీ॥ ఏమిచేసెదొ నన్నట్టు ♦ లేలుకొనెదొ
దళితరిపుజాల మృగమద ♦ తిలకఫాల

సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 95

సీ॥ సతత ప్రీతామృతా ♦ స్వాదచిత్తసురౌఘ
ము నంజేర్చి స్వర్లోక ♦ ముననెయుంచు
జననమరణక్లేశ ♦ మనుభవించెడు జీవు
లను జేర్చి భూలోక ♦ ముననెయుంచు
నిరతరంధ్రాన్వేష ♦ నిష్ఠపన్నగ కులం
బునంజేర్చి పాతాళ ♦ ముననెయుంచు
మతినసహ్యవ్యథ ♦ లంది ఘోషిలు పాపు
లను జేర్చి రౌరవం ♦ బుననెయుంచు

తే॥ గీ॥ మెచటనుంచిన నీభక్తి ♦ నెపుడు విడువ
నట్టు కృపసేయు వరము నా ♦ కెట్టులైన
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 96

సీ॥ దేవర శ్రీపాద ♦ దివ్యభక్త్యున్మేష
మధుర సుధారస ♦ మాని దృప్తిఁ
జెందిన మామక ♦ జీవితంబంతయు
సరసీరుహాక్ష నీ ♦ సమ్ముఖమున
నంజలిఘటియించి ♦ నమ్రశిరస్కుండ
నై బాష్పపూరిత ♦ నయనయుగళ
మును గల్గి మేన్గగు ♦ ర్పొడువ గద్గదికతో
భవదీయ సుగుణ వై ♦ భవముఁ దలఁచి

తే॥ గీ॥ మాటిమాటికిఁ బరవశ ♦ మానసుండ
నగుచుఁ జరుపఁగఁజూడు నా ♦ కన్యమేల
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 97

సీ॥ తరణిబింబము నెప్పు ♦ డరవిందములుమాడ్కి
నీమూర్తిఁ గనఁగోరు ♦ నేత్రయుగము
స్తోకకంబంతరి ♦ క్షోదకంబునుబలె
శ్రీపాదతీర్థంబె ♦ జిహ్వగోరు
దందశూకంబులు ♦ దారగీతముఁబోలె
శ్రవణముల్గోరు మీ ♦ సత్కథాళి
నంబుదంబును మయూ ♦ రంబుకైవడి భవ
చ్చరణ నీరజధూళి ♦ శిరముగోరు

తే॥ గీ॥ కటకట నను రౌరవాది లో ♦ కములఁద్రోసి
కష్టపెట్టెదో దేవర ♦ కడకుఁదీసి
నిత్యకైంకర్య మొసఁగెదో ♦ నే నెఱుంగ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 98

సీ॥ ఎటుఁద్రిప్పిననుద్రిప్పు ♦ మిచ్చవచ్చినయట్లు
శ్రీభాగవతగోష్ఠిఁ ♦ జెందఁజూడు
మేమిచేసినఁజేయు ♦ మెవ్వేళ ననుభవ
త్పరిచర్యలం దాస ♦ పడఁగఁజూడు
మెందుఁద్రోసినఁద్రోయు ♦ మిందిరాధవతమో
గుహఁబడి చింతిల ♦ కుండఁజూడు

మేదిగూర్చినఁ గూర్చు ♦ మో దయానిధి దుర
హంకృతి ననుఁజేర ♦ నట్లుచూడు
తే॥ గీ॥ నెన్నికష్టంబు లిచ్చిననిమ్ము ♦ మెపుడు
నిను దలంచుచు దాసోహ ♦ మనఁగఁజూడు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 99

సీ॥ కఱకుటమ్ముల మిమ్ముఁ ♦ గప్పిన భీష్ముపై
జాలినొందినమాట ♦ జ్ఞప్తియున్న
భల్లుకేశ్వర ముష్టి ♦ ప్రహారంబులకు సైఁచి
కరుణఁగాంచిన మాట ♦ మరువకున్నఁ
దన్నిన భృగు నెద ♦ మన్నించి లాలనఁ
జేయుట విస్మృతిఁ ♦ జెందకున్న
గురుశిలావృష్టిఁ బైఁ ♦ గురియించిన మహేంద్రు
నరసి ప్రోచినమాట ♦ గురుతుయున్న
తే॥ గీ॥ నస్మదపరాధములు సైచు ♦ టనఁగ నెంత
వంతఁదీరిచి నను గాచు ♦ టెంతవింత
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్న కేశవదేవ వి ♦ శాలభావ. 100

సీ॥ ఋణపాతకంబెట్లు ♦ నను గష్టపెట్టునో
యనిబూని నీవె కా ♦ పాడుమయ్య
భవసాగరం బెప్పు ♦ డవలీలముంచునో
తప్పించి కృపఁజూడఁ ♦ దలఁచుమయ్య

వను మృత్యు వేక్షణం ♦ బున మోసగింపఁగా
నుండెనో కన్పట్టి ♦ యుండుమయ్య
కర్మశేషం బెట్టి ♦ గతి కీఁడ్చెనో నన్నుఁ
జేయూఁత నొసఁగి ర ♦ క్షింపుమయ్య

తే॥ గీ॥ నిన్ను విడనాడి జీవింప ♦ నేరనయ్య
ప్రాపువిడకుంట కే నీ ప ♦ రాయినయ్య
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 101

సీ॥ ఆశ్రితావనదీక్ష ♦ నంది వెల్గెడు భవ
త్సవ్యదివ్యపదాంబు ♦ జంబుఁజాచి
తత్సమప్రతిభాయు ♦ తంబగు దక్షిణాం
ఘ్రి సరోరుహంబు నొ ♦ క్కింతకుంచి
సవ్యేతరంబైన ♦ జానుతటంబుపైఁ
దద్దివ్యహస్త ప ♦ ద్మంబుఁజేర్చి
యహిరాజభోగ ప ♦ ర్యంకమందపరక
రంబును హాయలు మీ ♦ రంగనుంచి
పరకరయుగముచే ♦ నరివారమారణ
కరములౌ శంఖ చ ♦ క్రములఁదాల్చి
ఘనసారమిశ్ర శ్రీ ♦ గంధ నవ్యసురత్న
భూషణాంచితుఁడవై ♦ పొల్పుమీర

తే॥ గీ॥ సిరియు భూనీళలును పాద ♦ సరసిజముల
భద్రముగనొత్త నిద్రాభి ♦ ముద్రితుండ

వగుచుఁ బవళించియున్న నీ ♦ దగు విలాప
మూర్తి నెప్పుడు మన్మనో ♦ బుజమునందు
నిల్పి కృపఁజూడ నెంచు న ♦ న్నల్పుఁడనక
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 102

సీ॥ శుద్ధసాత్త్వికప్రకా ♦ శోదంచితం బైన
పదమునం బరరూపి ♦ వౌచునుండి
ప్రాకృతబ్రహ్మాండ ♦ పంక్తులు సృజియించి
తాల్చి పంచవ్యూహ ♦ తనువు లచట
విశ్వవిఖ్యాతమౌ ♦ విభవత్వమున మీన
కమఠకోలాది రూ ♦ పములనొంది
తతజీవకోటి హృ ♦ త్తటసార సోదరాం
తర్యామివై సంత ♦ తంబు నిలిచి
తే॥ గీ॥ భుజగశైలాది బహువిధ ♦ భోగ్యదేశ
సమితి నర్చాస్వరూపివై ♦ సంస్మరింప
సకలచేతన రక్షణే ♦ క్షణుఁడవగుచు
నిండియుండిన నీ కిదే ♦ దండ మిడుదు
మఱచినను నేను నిను నన్ను ♦ మఱువకయ్య
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 103

సీ॥ ప్రారబ్ధవశముచేఁ బైఁబడ్డ కష్టముం
బాపి రక్షింప నీ ♦ భారమంటి

జన్మలో నొకపరి ♦ శరణన్న వారల
కభయప్రదుండ వీ ♦ వనుచు వింటి
నే నొనర్చిన పాప ♦ నివహము న్నెంచి
త్వద్భక్తి నిమ్మని ♦ తలఁచుచుంటి
నాయదృష్టంబుచే ♦ సకల దైవత చక్ర
వర్తివౌ నీయందె ♦ వాంఛఁగొంటి
తే॥ గీ॥ చిత్తశుద్ధికి భంగంబుఁ ♦ జేయకంటి
నమ్మియుంటిని నిన్మదిం ♦ దమ్మికంటి
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 104

సీ॥ భోగిరాడ్భోగోప ♦ భాగరత్నప్రభా
శబలిత నిజకాంతి ♦ సంఘనీవు
లోకైకనుత జగ ♦ ల్లోచనాన్వయ సరి
త్పతి కైరవాప్తుఁడై ♦ ప్రాజ్ఞుఁడైన
శ్రీమన్మహారాజ ♦ శేఖరుఁడౌ దశ
రథ సార్వభౌముని ♦ రమణియందు
జన్మించి శ్రీరామ ♦ చంద్రుండవై యొన
ర్చిన దివ్యచరిత వ ♦ ర్ణించి రాఘ
తే॥ గీ॥ వాభ్యుదయమను పేరుతో ♦ వసుధ జన్మ
సార్థకముఁ జేసికొననుంటి ♦ సమయ మరసి
యెట్లు దోడ్పడనుంటివో ♦ యిందిరేశ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 105

సీ॥ ఒకదివ్యచరణంబు ♦ నొనరుగా ముందిడి
నొగ నొక జానువు ♦ వంచి నిల్చి
సవ్యదక్షిణహస్త ♦ జలజంబులం గశా
జ్ఞానముద్రలఁబూని ♦ మానితముగ
ప్రణయరసావేశ ♦ భరితమై యొప్పారు
దృక్కుచేఁ బార్థుని ♦ దిక్కుఁజూచి
లలితకుండలకాంతి ♦ చలితమై యెడనెడ
గండభాగములందు ♦ మెండుకొనఁగ
సకలవేదాంతార్థ ♦ సారమై సంసార
తారమై వెల్గు గీ ♦ తామృతాబ్ధిఁ

తే॥ గీ॥ దేలి యాడించుచున్న మీ ♦ దివ్యమూర్తి
మన్మనస్తామరసపీఠ ♦ మందు నిత్య
వాసముం జేయుఁగాక గ ♦ ర్వాభిభూత
జాత చేతన హారరోష ♦ సూతవేష
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి♦శాలభావ. 106

సీ॥ శుభమస్తుతే యశ ♦ శ్శోభిత భువనాయ
విజయోస్తు దరచక్ర ♦ నిజకరాయ
స్వస్త్యస్తునీహార ♦ పతిమిత్రనేత్రాయ
కల్యాణమస్తుతే ♦ కలిహరాయ
శివమస్తు భవపద్మ ♦ భవనతపాదాయ
మంగళమస్తుతే ♦ మాధవాయ

భావుకమస్తుతే ♦ భవరోగహారణాయ
కుశలంసదాస్తు స ♦ ద్గుణగణాయ
తే॥ గీ॥ దాసజనపాలనోత్సాహ ♦ తరళితాంత
రంగవిభవాయతే నమో ♦ భంగురాయ
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 107

సీ॥ దండంబిదే పద్మ ♦ జాండకోటిపిచండ
ఖండితరిపు శిరః ♦ కాండ నీకు
వందనంబిదె మౌని ♦ బృందవందితలస
త్సుందర చరణార ♦ విందనీకు
జోహారిదే చతు ♦ ర్బాహాధరజితాంబు
వాహ సందోహ శ్రీ ♦ దేహ నీకు
సాష్టాంగమిదె భక్త ♦ కష్టాపనోద సం
తుష్టాంతరంగ సం ♦ స్పృష్ట నీకు
తే॥ గీ॥ ప్రణతిశతమిదె మోహిత ♦ బ్రహ్మరుద్ర
శక్రముఖ్యాసురారాతి ♦ సంఘ నీకు
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 108

సీ॥ నతి నీకుఁ గారుణ్య ♦ మతి దయానిధి భక్త
వత్సల నీపాద ♦ వనజభక్తి
పరవశస్వాంతుండఁ ♦ గరుణతో నన్గావు
మస్మత్పురాతనం ♦ బైన కర్మ

వశముచే జడుఁడనై ♦ మశకకీటాది జ
న్మము లెన్నియో నొంది ♦ మామకీన
కర్మక్షయంబు న ♦ న్నొంటి భవదంఘ్రి
పంకేరుహద్వంద్వ ♦ పత్తనంబు
నీ సమయంబు బాది ♦ దాసదాసుఁడ జగ
త్పతి వలదిక నిల ♦ భవము నాకు
భవసాగరోదర ♦ పతితుండనా నన్ను
దరిఁజేర్చ మీపాద ♦ సరసిజములు
గాక వేఱొక దిక్కు ♦ గలదె మామక ధన
దారాది బహువిధ ♦ భార మిపుడె

తే॥ గీ॥ శ్రీ జనార్దన నీయందుఁ ♦ జెందఁజేసి
యుంటి శరణాగతుండనై ♦ యుష్మదంఘ్రి
సేవనోనగూర్చి వేగ ♦ రక్షింపుమయ్య
సురుచిరవిలాస లశునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 109

సీ॥ అథవశ్రీ వైఖాన ♦ సాన్వయ కలశాబ్ధి
పూర్ణసుధాకర ♦ మూర్తియైన
శ్రీరామదేశిక ♦ సూరివర్యుఁడు గలం
డఖిలార్థవేది మో ♦ హాప్రభేది
తద్ధర్మపత్నియై ♦ దనరు లక్ష్మీనర్స
మాంబకు నేఁ దృతీ ♦ యాత్మజుండ
మహిశ్రీభరద్వాజ ♦ మౌని గోత్రుఁడ భవ
త్పద నీరజార్చనా ♦ ప్రముదితుండ

సర్వేశ రామాను ♦ జాభిధానుండ మీ
సహజకోమల కృపా ♦ సముదయమునఁ
గూర్చియొసఁగినాడ ♦ నోర్చి లోపములున్నఁ
గైకొని యీశత ♦ కంబు నన్నుఁ

తే॥ గీ॥ కరుణఁ గృతకృత్యుఁ జేయుమో ♦ ఘనఘనాంగ
రక్షితామర సామ్రాజ్య ♦ లసదపాంగ
సురుచిరవిలాస లసునాఖ్య ♦ పురనివాస
చన్నకేశవదేవ వి ♦ శాలభావ. 110

పరిసమాప్తము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

—* తప్పొప్పుల పట్టిక. *—

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	9	వాడనో	వాఁడనో
3	21	లజ్జలం	లజ్జెలం
5	19	పాథోధి	పాథోధి
7	18	రుణ ♦ వీక్షిం	రుణ వీ ♦ క్షిం
10	15	కస్టౌఘ	కష్టౌఘ
20	4	గొప్పయెంత	కులమదెంత
26	8	బాగ్య	భాగ్య
28	4	తండవ	దండవ
32	19	గనువేళ	కనువేళ
35	15	ష్టములు నీ ♦ వ	ష్టౌఘంబు ♦ వ
42	13	పాలుజే	పాలుచే
48	12	షిరుఁడు	ష్ఠిరుఁడు
55	1	కర్ణ	కీర్ణ